సర్వేను పారదర్శకంగా చేయాలి

బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధికా గుప్తా

మాట్లాడుతున్న ఇన్‌చార్జి కమిషనర్

వరంగల్, ఫిబ్రవరి 10 : గ్యాస్ కనెక్షన్ సమాచారాన్ని పారదర్శకంగా నమోదు చేయాలని బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ రాధికా గుప్తా అన్నారు. శనివారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో ఇంజినీరింగ్, శానిటేషన్, మెప్మా, అంగన్‌వాడీ సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రూ. 500కే గ్యాస్ సిలిండర్ అందజేయాలని సంకల్పించిన తరుణంలో ప్రతి దరఖాస్తుదారుడి సమాచారాన్ని సేకరించి యాప్‌లో నమోదు చేయాలన్నారు. గ్రేటర్ పరిధిలోని 40 వేల దరఖాస్తుల గ్యాస్ సమాచారం అస్పష్టంగా ఉందని, వాటిని ఒకే రోజు సరిచేసేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, సీఎంహెచ్‌వో రాజేశ్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, టీపీఆర్వో కోలా రాజేశ్‌కుమార్‌గౌడ్, టీఎంసీ రమేశ్ పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ...

గ్రేటర్‌లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇన్‌చార్జి కమిషనర్ రాధికా గుప్తా ఆదేశించారు. బల్దియా కార్యాలయంలో శానిటేషన్ విభాగంపై సమీక్ష నిర్వహించారు. గ్రేటర్‌లో పారిశుధ్య నిర్వహణ పక్కాగా నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. 10 రోజుల్లో 30 డివిజన్లలో పారిశుధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. మేడారం జాతరకు గ్రేటర్ నుంచి పారిశుధ్య కార్మికులను పంపించాలని సూచించారు.

గవర్నర్‌ను కలిసిన 'ఏకశిల' చైర్మన్ తిరుపతిరెడ్డి

గవర్నర్‌కు నివేదికను ఇస్తున్న తిరుపతిరెడ్డి

హసన్‌పర్తి, ఫిబ్రవరి 10 : గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌తోపాటు, ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్‌ను ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతిరెడ్డి శనివారం కలిశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నేటి విద్యా విధానం సమూల మార్పులు అనే అంశంపై నివేదికను అందించినట్లు తెలిపారు. ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ వంటి అధునాతన కోర్సులను పాఠశాల స్థాయి నుంచే అందించాలని కోరారు. ఈ సందర్భంగా గవర్నర్ సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కేఎస్ఆర్ పబ్లిషర్స్ అధినేత కేఎస్ఆర్ శ్రీనివాస్, సాంబయ్య, రవీంద్ర పాల్గొన్నారు.

విద్యార్థులు నైపుణ్యం పెంపొందించుకోవాలి

మాజీ ఎంపీ బోయినపెల్లి వినోద్‌కుమార్.. ఎస్వీఎస్‌లో స్ప్రింగ్ ఫైర్-24 సదస్సు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మాజీ ఎంపీ వినోద్‌కుమార్, చైర్మన్ తిరుమల్‌రావు

హసన్‌పర్తి, ఫిబ్రవరి 10 : విద్యార్థులు కాలానికి అణుగుణంగా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని మాజీ ఎంపీ బోయినపెల్లి వినోద్‌కుమార్ సూచించారు. భీమారంలోని ఎస్వీఎస్ విద్యాసంస్థలో రెండు రోజుల పాటు నిర్వహించే స్ప్రింగ్ ఫైర్-24 సదస్సును శనివారం ఎస్వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు ఆధ్వర్యంలో వినోద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్ట్‌లను ఆసక్తిగా తిలకించారు. విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఎస్వీఎస్ విద్యాసంస్థలు ముందుంటాయన్నారు. కాగా, ఆదివారం ఎంసెట్, పాలీసెట్ మాక్‌టెస్ట్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యాసంస్థల వైస్ చైర్మన్ ఎర్రబెల్లి సువర్ణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOANS

★వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార, ప్రాపర్టీ కొరకు అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇప్పించబడును. Cibil అవసరం లేదు. NPA కూడా దరఖాస్తు, హన్మకొండ. సెల్: 8790379618.
NTW-5689

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-323107

REAL ESTATE

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

HOUSE FOR SALE

★Prime Location, Near Water Tank, Nakkalagutta, Hanamkonda 427 Sq.yds. House for Sale, Cont: 9951635544, 8106263785.
NTW-323208

లీజుకు ఇవ్వబడును

★నర్సంపేటలోని మల్లంపల్లి మెయిన్‌రోడ్డుకు 5500 Sft. గల స్థలంలో గ్రౌండ్ ఫ్లోర్ లీజ్‌కు ఇవ్వబడును. మాల్స్, షోరూమ్స్, ఆఫీసులకు, బ్యాంకులకు మొదలగు వాటికి లీజ్‌కు ఇవ్వబడును. పూర్తి వివరాలకు సంప్ర: 9346476574.
NTW-154646

COMMERCIAL FOR SALE

★సికింద్రాబాద్, S.D. రోడ్, స్వప్నలోక్-సూర్యకిరణ్ కాంప్లెక్స్, 500 Sft., ఆఫీస్/గోడౌన్, 5వ అంతస్తు, సపరేట్ బాత్‌రూమ్, లిఫ్ట్/పార్కింగ్ కలిగిన కమర్షియల్ స్పేస్ అమ్మకం కొరకు కలదు. సెల్: 9246242210.
NT-319436

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

CHANGE OF NAME

★I, PINGILI JAGAN NMOHAN REDDY, R/o. 2-7-56/B2, Suchi Residency, Excise Cly., Subedari, Hanamkonda, Warangal Urban, TS-506 001. Changed My Name as PINGILI JAGANMOHAN REDDY, S/o. Pingili Venkat Reddy.
NT-311608

★I, PINGILI PRAVEEN KUMAR REDDY, R/o. 2-7-56/B2, Suchi Residency, Excise Cly., Subedari, Hanamkonda, Warangal Urban, TS-506 001. Changed My Name as PINGILI PRAVEEN REDDY, S/o. Pingili Jaganmohan Reddy.
NT-311608

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

కొనసాగుతున్న 'మహాలక్ష్మి' సర్వే

- వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి
- వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

ఖిలావరంగల్ : శివనగర్‌లో సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య

ఖిలావరంగల్/గిర్మాజీపేట/కాశీబుగ్గ, ఫిబ్రవరి 10 : మహాలక్ష్మి పథకంలో వివరాల నమోదు సర్వే కొనసాగుతోంది. పథకంలో గ్యాస్ సిలిండర్లకు ప్రభుత్వం అందించే రాయితీ కోసం పకడ్బందీగా లబ్ధిదారుల వివరాలు యాప్‌లో నమోదు చేయాలని వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ్య ఆదేశించారు. శనివారం శివనగర్‌లో ప్రజలన నుంచి అధికారులు తీసుకుంటున్న సమాచారాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్పీలు, అంగన్‌వాడీ, ఆశ, మెప్మా సిబ్బంది, అధికారులు మండలాల్లోని ఆయా కమ్యూనిటీ భవనాలు, ముఖ్య కూడళ్లలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమాచారం సేకరిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శివప్రసాద్ రెడ్డి, ఏఈ హాబీబ్, ఆర్పీలు పాల్గొన్నారు. అలాగే, 33వ డివిజన్ శాంతినగర్‌లోని మహాత్మాగాంధీ కమ్యూనిటీహాల్‌ను కలెక్టర్ సందర్శించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే, వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్‌లోని గోదాంలో మొదటి దశ ఈవీఎంల తనిఖీని కలెక్టర్ పీ ప్రావీణ్య పరిశీలించారు.

అధికారులపై అడిషనల్ కలెక్టర్ సీరియస్

గీసుగొండ : మహాలక్ష్మీ లబ్ధిదారుల తుది జాబితా రూపకల్పన, ఆన్‌లైన్ ప్రక్రియలో అలసత్వంపై అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులపై సీరియస్ అయ్యారు. మండలంలోని కోనాయిమాకులలో చేపడుతున్న సవరణ ప్రక్రియను పరిశీలించారు. అప్‌డేషన్‌లో ఆలసత్వం వహించే కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని ఎంపీవోను ఆదేశించారు. తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపీవో ప్రభాకర్ పాల్గొన్నారు.

మహాలక్ష్మీ పథకం సర్వే పరిశీలన

పర్వతగిరి/రాయపర్తి/చెన్నారావుపేట : పర్వతగిరి మండలంలోని వడ్లకొండ, పర్వతగిరి గ్రామాలతోపాటు రాయపర్తి మండలంలోని పెరికవేడు, రాయపర్తి గ్రామాల్లో మహాలక్ష్మీ పథకం సర్వేను జడ్పీ సీఈవో రాందాస్ రెడ్డి శనివారం పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీవో సుశీల్ కుమార్, కార్యదర్శి రఘు, ఎంపీడీవో కిషన్ నాయక్, ఎంపీవో రామ్మోహన్, ఉపేందర్, రమాదేవి పాల్గొన్నారు. అలాగే, చెన్నారావుపేట మండలంలోని పలు గ్రామాల్లో డీపీవో కల్పన ఆధ్వర్యంలో వివరాలు నమోదు చేసినట్లు ఎంపీవో శ్రీధర్‌రాజు తెలిపారు. కార్యదర్శులు రాజేందర్, వీరన్న, సురేశ్ పాల్గొన్నారు.

తొమ్మిది మంది సీఐలు, పది మంది ఎస్సైల బదిలీ

సుబేదారి, ఫిబ్రవరి 10 : తొమ్మిది మంది సీఐలు, పది మంది ఎస్సైలను బదిలీ చేస్తూ వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. సుబేదారి సీఐ ఎంఏ షుకూర్ కమిషనరేట్ సీసీఆర్‌బీకి బదిలీ కాగా, కొత్త సీఐగా ఎస్ వాసుదేవరావును నియమించారు. పర్వతగిరి సీఐగా బీ రాజగోపాల్, కేయూసీ సీఐగా సీహెచ్ శ్రీధర్, శాయంపేట సీఐగా పీ రంజిత్‌రావును నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న డీ మల్లేశ్ మల్టీ జోన్-1కు బదిలీ అయ్యారు. వీఆర్‌లో ఉన్న డీ మహేందర్‌రెడ్డి పాలకుర్తి, వరంగల్ టాస్క్‌ఫోర్స్‌లో పనిచేస్తున్న ఏ రాంబాబు మల్టీజోన్‌కు బదిలీ కాగా, ఇదే స్థానంలోకి ములుగు జిల్లా సీసీఎస్‌లో పనిచేస్తున్న పీ దయాకర్ నియమితులయ్యారు. అలాగే, హనుమకొండలో పనిచేస్తున్న ఎస్సై ఎన్ చెన్నకేశవులు దేవరుప్పులకు, ఇంతేజార్‌గంజ్‌లో పనిచేస్తున్న సాయిప్రసన్న పాలకుర్తికి, హనుమకొండలో పనిచేస్తున్న సందీప్ రాయపర్తికి, గీసుగొండలో పనిచేస్తున్న ఏ శ్వేత తరిగొప్పులకు, స్టేషన్‌ఘన్‌పూర్‌లో పనిచేస్తున్న హరికృష్ణ పీటీసీ వరంగల్, పాలకుర్తిలో పనిచేస్తున్న రవీందర్ పరకాలకు బదిలీ అయ్యారు.

డ్రిల్ నర్సరీని ప్రారంభించిన సీపీ

కరీమాబాద్/కాశీబుగ్గ, ఫిబ్రవరి 10 : మామునూరులోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రిల్ నర్సరీని శనివారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. నర్సరీలో డ్రిల్ శిక్షణ అందించే తీరును అధికారులు ప్రదర్శించారు. పీటీసీ ప్రిన్సిపాల్ పూజ, క్రైం డీసీపీ మురళీధర్, మామునూరు ఏసీపీ సతీశ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి నర్సంపేట పీఏసీఎస్ చైర్మన్ సస్పెన్షన్

నర్సంపేట రూరల్, ఫిబ్రవరి 10 : బీఆర్ఎస్ నుంచి నర్సంపేట పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు నర్సంపేట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ శనివారం తెలిపారు. మోహన్‌రెడ్డి బీఆర్ఎస్‌లో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున పెద్ద సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు.

పేకాట స్థావరంపై దాడులు

నర్సంపేట రూరల్, ఫిబ్రవరి 10 : మండలంలోని ముత్తోజిపేటలో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. శనివారం మధ్యాహ్నం ముత్తోజిపేట పాతబొడ్రాయి సమీపంలోని కీసరి శ్రీనివాస్ ఇంట్లో పేకాడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సై శ్రీలం రవి ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 3 సెల్ ఫోన్లు, రూ.1640 నగదును స్వాధీనం చేసుకుని కీసరి శ్రీనివాస్, ఎండీ అఖిల్‌పాషా, గోదారి సదానందం, ఎన్ సుధాకర్, ఎండీ అక్బర్‌పాషా, కీసరి రవీందర్‌పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

వేలేరు, ఫిబ్రవరి 10 : ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన వేలేరులో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వేలేరుకు చెందిన సూత్రపు రాజు(43) టిప్పర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కాగా, ఇటీవల అప్పులు పెరగడం, వాటిని ఎలా తీర్చాలో అర్థంకాక మనస్తాపంతో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా, రాజు ఆత్మహత్యపై ఇప్పటివరకు ఫిర్యాదు అందలేదని ఎస్సై డీ హరిత తెలిపారు.

రౌడీషీటర్లకు సీఐ కౌన్సెలింగ్

ఆత్మకూరు, ఫిబ్రవరి 10 : రౌడీషీటర్లకు సీఐ సంతోష్ కౌన్సెలింగ్ చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, అల్లర్లకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటాయని హెచ్చరించారు. సత్ప్రవర్తనతో ఉండాలన్నారు.

జాతీయ రహదారిపై నిఘా

దామెర, ఫిబ్రవరి 10 : మేడారం జాతరను దృష్టిలో పెట్టుకుని వాహనాల రాకపోకలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు పరకాల ఏసీపీ కిశోర్‌కుమార్ తెలిపారు. శనివారం దామెర పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో సీఐ మల్లేశ్, ఎస్సై కొంక అశోక్ పాల్గొన్నారు.

హెచ్ఎంలకు సన్మానం

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 10 : జిల్లాలోని ప్రభుత్వ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులను మట్టెవాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు టీ ప్రకాశ్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. ముఖ్య అతిథులుగా వరంగల్, హనుమకొండ డీఈవోలు వాసంతి, అబుల్ హై పాల్గొని వారిని సత్కరించారు. కార్యక్రమంలో టీటీఏ రాష్ట్ర అధ్యక్షుడు కే ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి ఎం బ్రహ్మచారి, నర్సింహ, ఉపాధ్యక్షుడు రవి, వెంకటేశం, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు కార్యకర్తలే పట్టుగొమ్మలు

మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

కరీమాబాద్ : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్

పోచమ్మమైదాన్/కరీమాబాద్, ఫిబ్రవరి 10 : బీఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్మలని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ 12వ డివిజన్‌లో కార్పొరేటర్ కావటి కవితారాజు యాదవ్ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ కార్యకర్తలు ఎవరూ కూడా ఓడిపోయామని దిగులు చెందవద్దన్నారు. ధైర్యంగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీని నమ్ముకున్న కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాజు, సదానందం, రాంకీయాదవ్, వాసు, ఐలయ్య పాల్గొన్నారు. అలాగే, 40వ డివిజన్‌లో కార్పొరేటర్ రవి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కూడా నన్నపునేని పాల్గొని మాట్లాడారు. అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేయకపోతే వదిలి పెట్టమన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మరుపల్ల భాగ్యలక్ష్మి, డివిజన్ అధ్యక్షుడు విజయ్ నాయకులు కోటేశ్వర్, అనిల్‌కుమార్, కృష్ణ, కుమార్, మధు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి, ఫిబ్రవరి 10 : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించుకునేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలకేంద్రంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన నర్సంపేట రూరల్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజమన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. ప్రధానంగా ఆరు గ్యారెంటీల పేరుతో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మెడలు వచ్చాలని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ప్రతి కార్యకర్త ఉద్యమించాలని సూచించారు. సమావేశంలో జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

పీవీకి భారతరత్న ప్రకటించడంపై హర్షం

లక్నేపల్లిలో స్వీట్లు పంపిణీ చేస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట రూరల్, ఫిబ్రవరి 10 : మాజీ ప్రధాని దివంగత పీవీ నర్సింహరావుకు కేంద్ర ప్రభుత్వం అత్యుత్తమ భారతరత్న ప్రకటించడంపై మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. శనివారం పీవీ జన్మస్థలమైన లక్నేపల్లిలో సంబురాలు నిర్వహించారు. స్థానిక పీవీ మెమోరియల్ ట్రస్టులో పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులతోపాటు మాజీ సర్పంచ్ గొడిశాల రాంబాబుగౌడ్, మాజీ ఎంపీటీసీ శ్యాంసుందర్, మాజీ ఉప సర్పంచ్ పీ సంతోష్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పీ కొమ్మాలు, బీ భాస్కర్, రాజు, పీవీ మెమోరియల్‌ట్రస్టు నిర్వహకుడు ఎం రవీంద్రాశర్మ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ప్రజలకు స్వీట్లు పంపిణీ చేపట్టారు.

ఆర్ట్స్ కళాశాలలో..

హనుమకొండ చౌరస్తా : మాజీ ప్రధాని పీవీకి భారతరత్న రావడం వరంగల్ జిల్లాకు గర్వకారణమని ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. శనివారం కాలేజీలో పీవీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య హనుమంతు, సహాయక రిజిస్ట్రార్ సరళాదేవి పాల్గొన్నారు.

ఎస్సార్‌లో కొనసాగుతున్న మోడల్ యునైటెడ్ నేషన్ 2024

హసన్‌పర్తి, ఫిబ్రవరి 10 : అనంతసాగర్‌లోని ఎస్సార్ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించే మోడల్ యునైటెడ్ నేషన్ కార్యక్రమం కొనసాగుతోంది. రెండో రోజు వివిధ దేశాల అభ్యర్థులుగా విద్యార్థులు ప్రాతినిధ్యం వహించారు. అనంతరం ఆటపాటలతో అలరించారు. ఎస్సార్‌యూ ఎంయూఎన్ కార్యక్రమ కన్వీనర్ ఎండీ సల్లావుద్దీన్ వివిధ విభాగాధిపతులు విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయి స్వాధీనం : ఇద్దరి అరెస్ట్

సుబేదారి, ఫిబ్రవరి10 : హనుమకొండ పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి ఏడు కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. ఒడిశా రాష్ట్రానికి చెందిన మల్లోనెక్, అంకిత్ దూబే శనివారం రాత్రి వరంగల్ రైల్వే స్టేషన్‌లో రైలు దిగి, హైదరాబాద్ మీదుగా మహారాష్ట్ర సోలాపూర్‌కు వెళ్లడానికి ఆటోలో హనుమకొండ బస్‌స్టేషన్‌కు వచ్చారు. అక్కడ హనుమకొండ పోలీసులకు వీరి రెండు బ్యాగులను తనిఖీచేయగా, ఏడున్నర కిలోల గంజాయి దొరికింది. ఇద్దరిని అరెస్ట్ చేసి గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

కొత్తూరు జెండాలో అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

సుబేదారి,ఫిబ్రవరి10 : హనుమకొండ పోలీసు స్టేషన్ పరిధి కొత్తూరు జెండాలో అనుమానస్పదంగా వ్యక్తి మృతిచెందిన సంఘటన శనివారం జరిగింది. కొత్తూరు జెండాలో భాస్కర్ (50) ఒంటరిగా అద్దెకు ఉంటున్నాడు. శనివారం ఇంట్లో మృతిచెంది ఉన్న విషయాన్ని ఇంటి యజమాని గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. కాగా, మృతుడి భార్య, కుమారుడు హైదరాబాద్‌లో ఉంటున్నారు. కాగా, మృతుడు భాస్కర్ మెడపై గాయాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించి, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు.

ఐస్‌క్రీం కేంద్రంపై పోలీసుల దాడి

పోచమ్మమైదాన్, ఫిబ్రవరి 10 : వరంగల్ బాలాజీ నగర్ ఎనుమాములలోని ఐస్‌క్రీం కేంద్రంపై టాస్క్ ఫోర్స్ సిబ్బంది శనివారం దాడులు నిర్వహించారు. అక్రమంగా నిల్వ చేసిన ఐస్‌క్రీంతో పాటు నిషేధిత ప్లాస్టిక్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఐస్‌క్రీం దుకాణదారుడు గంధం వరప్రసాద్‌ను అదుపులో తీసుకున్నారు. రూ.29,250, కల్తీ ఐస్‌క్రీంలు, నిషేధిత ప్లాస్టిక్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నామన్నారు. శివను విచారించగా, ఎలాంటి ఫుడ్ లైసెన్స్ లేకుండానే మ్యాంగో, చాకోబార్, కోన్, గ్రేప్, స్ట్రాబెర్రీ ఐస్‌క్రీంలను నిల్వ చేసినట్లు అంగీకరించినట్లు తెలిపారు. కాగా, టాస్క్‌ఫోర్స్ టీం ఇన్‌స్పెక్టర్ రమేశ్, ఎస్ఐ నర్సింహారావు, సిబ్బందిని ఆయన అభినందించారు.

కెనాల్‌లో కొట్టుకొచ్చిన మృతదేహం

నెక్కొండ, ఫిబ్రవరి 10 : ఎస్సారెస్పీ కెనాల్‌లో మహిళ మృతదేహం కొట్టుకొచ్చిన సంఘటన మండలంలోని బొల్లికొండలో శనివారం వెలుగుచూసింది. సుమారు 25 ఏళ్ల మహిళ దాదాపు పదిరోజుల కిందట మృతిచెంది ఉంటుందని, ఆమె ఎడమ చేయిపై 'ఎ' ఆకారంలో పచ్చబొట్టు ఉందని ఎస్సై జానీబాషా తెలిపారు. పంచాయతీ కార్యదర్శి పెంటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వివరాలకు 87126 85236, 87126 85026లో సంప్రదించాలని కోరారు.

ఇరువర్గాల మధ్య గొడవ

ఖిలావరంగల్, ఫిబ్రవరి 10 : రోడ్డుపై ఇరు వర్గాలకు చెందిన యువకులు పరస్పర దాడులకు దిగి ఒకరిపై ఒకరు మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. రుద్రమాంబనగర్‌కు చెందిన చుంచు సాయిరాం, ఖిలావరంగల్‌కు చెందిన రాజేశ్‌తో పాటు మరి కొంత మంది ఖిలావరంగల్ పెట్రోల్ పంపు సమీపంలో బైక్ విషయంలో దాడులు చేసుకున్నారు. ఇరువర్గాలు ఫిర్యాదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

శాయంపేటలో కానరాని పారిశుధ్య పనులు

శాయంపేట ఫిబ్రవరి 10 : గ్రామాల్లో ఈ నెల 7 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ప్రభుత్వం చేపట్టింది. కానీ మండలంలోని గ్రామాల్లో నామమాత్రంగా పనులు చేపట్టినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో రోడ్లపై చెత్తాచెదారం కనిపిస్తోందని, డ్రైనేజీలు క్లియర్ చేయడం లేదని వాపోతున్నారు. గట్లకనపర్తి, సూరంపేట, శాయంపేట, మందరిపేట తదితర గ్రామాల్లో రోడ్లపై చెత్త కనిపిస్తోంది. శాయంపేట బస్టాండ్